


# పురుషులందు పుణ్యపురుషులు వేరయ...

ఎ. వి. రమణారావ్

**మౌంట్ రోడ్‌లో** ఉన్న ఒక ప్రసిద్ధి చెందిన కంపెనీ నుండి నాకు ఇంటర్వ్యూ వచ్చింది. ఇంటర్వ్యూ రేపే. నాన్న ఎవరితోనైనా రికమెండ్ చేయిస్తే అవుతుందేమోనని ఆ ప్రయత్నంలో ఉన్నారు. అమ్మ మరోసారి దేవుళ్ళందరికి మొక్కులు మొక్కుకుంది. ఇంటర్వ్యూ అనగానే నాకు భయంతో జ్వరం వచ్చినట్లు ఉంటుంది. ఇంటర్వ్యూకి వెళ్ళి వచ్చిన తరవాత బాగానే ఆన్సర్ చేశానన్న తృప్తి, ఉద్యోగం తప్పకుండా దొరుకుతుందన్న ఆశ, తీరా సెలెక్టెడ్ లిస్టులో పేరు ఉండకపోవడం అంతా మామూలైపోయింది. ఒక జాబ్ కోసం రెండువేలు అప్పు చేసి లంచంకూడా కట్టారు నాన్న. ఉద్యోగమూ దక్కలేదు, డబ్బూ దక్కలేదు. నెల నెల వడ్డీ కట్టేసరికి ఇంట్లో ఒక్కొక్క వస్తువు సార్వాడీ కొట్లో చేరుతుంది.

అయినా సరే, ప్రతిసారీ కొత్త ఆశ, కొత్త ప్రయత్నం. రాత్రి ఇంటర్వ్యూకి ప్రిపేర్ అవుతూ మధ్య మధ్య 'ఈ ఉద్యోగం వస్తే ఎలా ఉంటుంది' అని తీయటి వూహలు వూహించుకుంటూ తెల్లవారుఝామున నిద్రపోయాను.

నిద్రలేచేసరికి ఏడయింది. బెడ్ టీ అలవాటు లేకపోయినా కొంచెం హుషారుగా ఉంటుందని కొంచెం టీ త్రాగాను. బయట గుమ్మం దగ్గరకు వచ్చి నిల్చుని చూశాను. నడవ అంతా పద్మవ్యూహంలా ఉంది. బట్టలుతకడం, సామాన్లు తోమడం, పిల్లలకు స్నానాలు చేయించడం—ఎవరి పనులు వారు చేసుకుంటున్నారు. అది అర గ్రౌండ్ స్థలంలో కట్టించిన తొమ్మిది పోర్షన్ల ఇల్లు. ఒంటి ద్వారాల పోర్షన్లు. వాటిలో ఎలా ఉండాలంటే ఎలుక కలుగులో దూరినట్లు! అందరికి కామన్‌గా ఒక బాత్ రూమ్, ఒక లెట్రిన్, ఒక కొళాయి. అలవాటు ప్రకారంగా అందర్ని తప్పించుకొని లెట్రిన్ దగ్గరకు చేరుకున్నాను. లోపల ఎవరో ఉన్నారు. బయట

అర్జునన్ బకెట్‌తో నీళ్ళు పట్టుకుని నిల్చుని ఉన్నాడు. లలని రవివారనే నేను వెళ్ళాలి. ఆయన లోపలకు వెళితే రెండు సిగిరెట్లు అయితే గాని బయటకు రాడు. ఈరోగా ఏదైనా అర్జంటు కేసు వస్తే ఇంక అంతే! అందుకని ఇంటికి వచ్చి బ్రష్ తీసుకున్నాను. ఇంటర్వ్యూకి వెళ్ళిన రోజే షేవ్ చేసుకోవడం అపశకునం అని అమ్మ మాటి మాటికి పోరడం వలన నిన్ననే షేవ్ చేసుకున్నాను. సరే, ఆ లెట్రిన్ పనేదో ముగించుకుని బాత్‌రూమ్ దగ్గరకు వచ్చాను. సరిగ్గా అప్పుడే రంజని లోపలకు వెళుతోంది. ఆమెను కొంచెం సేపు ఆపుతున్నాను. అయిదు నిమిషాల్లో స్నానం చేసుకుని వచ్చేస్తానని బ్రతిమాలాను. ఆమె ససేమిరా అంది. 'ఈ వేళ శుక్రవారం. పైగా కృత్తిక. ఇంకా ఏ పని కాలేదు. పూజెప్పుడు చేసుకుంటాను? వండి కేరేజి ఎప్పుడు కడ్తాను' అని అంటూ బాత్‌రూమ్‌లో దూరిపోయింది. ఆమె బాత్‌రూమ్‌కి వెళ్ళిందంటే అరగంట! మరేం చేస్తుందో లోపం! ఇంకేం చేయను? అంతవరకు వెయిట్ చేసి స్నానం అయిందనిపించుకొని ఇంటికి వచ్చి డ్రెస్ చేసుకొని, కాఫీనీళ్ళు నోట్లో పోసుకుని బస్ స్టాండ్‌కు వచ్చాను. సమయం 8—50 అయింది. సరిగ్గా 10—30 కి ఇంటర్వ్యూ.

సమయం తొమ్మిది ముప్పావు కావస్తోంది. ఒక్క బస్సు నిలబడ్డంలేదు. ఆఖరికి ఒక బస్సు నిలబడింది. ఫుట్ బోర్డు మీద కాలు పెట్టుకుని పక్షిలా వేలాడ్డానికి చోటు దొరికింది.

బస్సు ఎగ్మూర్ దగ్గర సడెన్‌గా ఆగింది. ట్రాఫిక్ పోలీసులు నిలబెట్టేశారు! ఫుట్ బోర్డు మీద ఉన్న వాళ్ళందర్నీ దించేశారు. నన్నుకూడా దించేశారు. అప్పటికే అక్కడ నో పాతిక, ముప్పై మంది దాకా ఉన్నారు. వస్తున్న ప్రతి బస్సు ఆపి ఫుట్‌బోర్డు మీద ఉన్న వాళ్ళని లాగేస్తున్నారు. నాకేం చేయాలో తోచడం లేదు. కొంచెం సేపటికి అక్కడున్న కానిస్టేబుల్ దగ్గరకు వెళ్ళి నా పరిస్థితి చెప్పి అతన్ని విడిచిపెట్టమని బ్రతిమాలుకున్నాను.

"ఇంటర్వ్యూ అయితే ఆటోలో వెళ్ళలేక పోయావా?" అనడిగాడు గేలిగా.

"నేను చాలా పేదవాణ్ణి, సార్" అన్నాను.

"అయితే నడిచి వెళ్ళవలసింది" అన్నాడు. ఇంక మరేం మాట్లాడడానికి తోచలేదు. బ్రతిమాలి ప్రయోజనం శూన్యం అనిపించింది.

నాకు చాలా ఆత్రతగా ఉంది. ఇంటర్వ్యూకి అందుకోలేకపోతే—రావలసిన ఉద్యోగాన్ని నా చేతులార చెడగొట్టుకున్నట్టవుతుంది. తరవాత మరో కానిస్టేబుల్‌తో నా గోడు చెప్పుకుని బ్రతిమాలు కొన్నాను.

"ఇంకొంచెం సేపట్లో లారీ వస్తుంది. ఎక్కి కోర్టుకు వెళ్ళి ఫైన్ కట్టి నీ ఇష్టం వచ్చిన దగ్గరకి వెళ్ళు" అన్నాడు విసుగ్గా.

"10—30 గంటలకు ఇంటర్వ్యూ, సార్" అన్నాను.

"ఫరవాలేదు—నీ పేరు అంత వేగంగా పిలవరులే. ఒకవేళ పిలిచినా ట్రాఫిక్ పోలీసులు పట్టుకొన్నారు. కోర్టుకు వెళ్ళి ఫైన్ కట్టి వస్తున్నానని వాళ్ళతో చెప్పుకో" అని కోపంగా చెప్పేశాడు. నేను ఎంతగానో బ్రతిమాలాను. చివరికి 15 రూపాయలు ఇచ్చి వెళ్ళిపోమన్నాడు.

విడిచిపెట్టవలసి వస్తుంది' అని చాలా స్ట్రిక్ట్‌గా పోలీస్ డిపార్టుమెంటు నడుస్తున్నట్లు మాట్లాడాడు. కాని అప్పటికే ఏవో రూలింగ్ పార్టీ వాళ్ళ పేర్లు చెప్పి ఇద్దరు, డబ్బులిచ్చి నలుగు రైదుగురు వెళ్ళిపోయారు. ఆ మాటే అడగా లనుకున్నాను గాని అడగలేదు. ఆయన కాళ్ళు పట్టుకుని ఏడ్చేశాను. ఇన్‌స్పెక్టర్ నా కాలర్ పట్టి పైకెత్తి ఫెడీల్‌మని చెంపమీద ఒకటి ఇచ్చి లారీ దగ్గరకు తోసేశాడు. అంతలో తెల్లటి అంబాసడర్ అక్కడకు వచ్చి ఆగింది. అందులోంచి పోలీస్ ఆఫీసర్ దుస్తుల్లో ఒకరు దిగారు! అందరు మరబొమ్మల్లా సెల్యూట్ చేశారు.

"ఏమిటి?" నన్ను చూపిస్తూ ఇన్‌స్పెక్టర్ని అడిగాడు.

"ఫుట్ బోర్డు కేసు, సార్" అని ఇన్‌స్పెక్టర్ చెప్పాడు.



ఫోటో: కె. మురళీధర్

"కోర్టు కెళ్ళినా రు. 15 ఫైన్ కట్టాలి ఇంటర్వ్యూకి వెళుతున్నావు కాబట్టి విడిచి పెడతాను. లేదంటే రు. 100 ఇచ్చినా వదలను" అన్నాడు.

"నా దగ్గర అంత డబ్బు లేదు, సార్. మూడు రూపాయలే ఉంది" అన్నాను దీనంగా.

"అయితే జెయిల్లో కూర్చో" అని విసుగ్గా వెళ్ళిపోయాడు.

సమయం అప్పటికే 10—40 కావస్తోంది. ఇంతలో లారీ వచ్చింది! ఒక్కొక్కర్నే పేర్లు రాసుకుని ఎక్కిస్తున్నారు. దొరికిన ఉద్యోగమే పోయినట్లనిపించింది నాకు. ఇంటర్వ్యూకి వెళ్ళి ఉంటే, ఉద్యోగం వస్తే...ఇలా ఆలోచిస్తే గుండె పిండినట్లయి ఏడుపు వచ్చింది.

చివరకు ఏడుస్తూ ఇన్‌స్పెక్టర్ దగ్గర కెళ్ళి నా పరిస్థితి చెప్పి బ్రతిమాలుకున్నాను. ఆయన వినలేదు. 'జస్ట్ అర గంటలో అంతా ముగిసిపోతుంది. కోర్టులో ఫైన్ కట్టి వెళ్ళిపొండి. ఇలా విడిచిపెట్ట కూడదు. నిన్ను విడిచిపెడితే అందర్నీ

నేను ఏడుస్తూనే ఆయన దగ్గరకు వెళ్ళి నా విషయం చెప్పి, నా ఇంటర్వ్యూ లెటర్ చూపించాను. నా పేదరికాన్ని, మా ఇంటి పరిస్థితిని బస్‌లో ఫుట్‌బోర్డు మీద ఎందుకు రావలసి వచ్చిందో చెప్పాను. అవకాశం వస్తే ఇంటర్వ్యూకి వెళ్ళివచ్చి కోర్టులో ఫైన్ కట్టేస్తానని చెప్పాను. అంతేగాకుండా వీళ్ళు నలుగురైదుగురు దగ్గర డబ్బు తీసుకుని వదిలేశారని, ఫలానా రూలింగ్ పార్టీ ఆయన పేరు చెపితే ఇంకొకరిని విడిచిపెట్టారని, నన్ను 15 రూపాయలడిగారని నా దగ్గర అంత డబ్బులేదని చెప్పాను. ఏదైతే అదే అయింది—నిండా మునిగినవాడికి చలేమిటని.

ఆయన ఒక్క క్షణం ఆలోచించి "సరే, కారెక్కు" అన్నారు.

ఆయన కారులో కూర్చుంటూ ఆ కంపెనీ దగ్గరకు తీసుకెళ్ళమని డ్రైవర్‌తో చెప్పారు. సమయం అప్పటికే 11—30 దాటింది. పది నిమిషాల్లో కంపెనీ దగ్గరకు చేరుకున్నాను.

కంపెనీ మెయిన్ గేట్ దగ్గర వాచ్‌మన్ వచ్చి వివరాలు అడిగాడు. డ్రైవర్ 'పోలీస్ కమీషనర్' అని చెప్పాడు. వాచ్‌మన్ సెల్యూట్ చేసి గేట్ తెరిచాడు. అప్పుడే తెలుసుకున్నాను ఆయన పోలీస్ కమీషనర్ అని. బహుశః వాచ్‌మన్ ఫోన్ చేశాడేమో! కారు ఆఫీసు దగ్గరకు వెళ్ళేసరికి ఎవరో ఇద్దరు ఆఫీసర్లు ఎదురుగా వచ్చి విష్ చేశారు. కమీషనర్‌గారు కార్లో ఉండే అడిగారు:

"ఇంటర్వ్యూ ఆరంభం అయిందా?"

"ఎస్సార్. కంటిన్యూ అవుతోంది" అన్నారు.

నా గుండెలో రాయి పడింది.

"కె. ఉదయకుమార్ పేరుపిలిచారా?" అనడిగారు మళ్ళీ. నా పేరెలా తెలుసుకున్నారో అనుకున్నాను. నా ఇంటర్వ్యూ లెటర్‌లోది గుర్తు పెట్టుకుని ఉంటారని అనుకున్నాను.

"జస్ట్ ఒన్ మినిట్ సార్. లోపలికెళ్ళి చూసొస్తాను" అని ఒకరు లోపలికి పరుగెత్తారు.

వెళ్ళినంత వేగంగానే తిరిగొచ్చి "ఇంకా పిలవలేదు సార్" అని చెప్పారు.

"నౌ యు కెన్ గో—విష్ యు బెస్ట్ ఆఫ్ లక్" అని నవ్వుతూ నాతో చెప్పి కరచాలనం చేసి పంపించారు.

నేను ఆయనకు థాంక్స్ చెప్పి వచ్చేశాను.

ఉద్యోగం వచ్చింది! అపాయింట్‌మెంట్ ఆర్డర్స్ తీసుకొని జాబ్‌లో చేరిపోయాను. ఉద్యోగంలో చేరిన కొద్ది రోజులకు తెలిసింది ఉద్యోగం నా మొహానిగ్గాని నే నాడ పాడిచిన ఇంటర్వ్యూకి గాని రాలేదని. అది కేవలం పోలీస్ కమీషనర్ గారితో ఆయన కారులో రావడమేనని!

నా కింకా ఆయనతో కరచాలనం చేస్తున్నట్టే ఉంది. ★